463) సామంతం/తోడి

ప॥ రాచాజ్ఞ మరలించ రాజే కర్తగాన। యేచి నీకు శరణంటి నిది మానుపవే॥

చ॥ కడు సహాకరించినను తొల్లి ఘనుడు నారదమౌని।
బెడిదపుటింతి జేసి నీమాయ ఆతని బిడ్డల గనిపెంచెను।
అదరి నే ననగా నెంతటివాడను అది నేగడపగలనా।
తడవి నే శరణంటి దనుజారి ఆమాయ దగ్గరకుండగజేయవే॥

చ॥ మహి మిమ్ము మోచేనని మున్ను మదించినగరుడనిని।
సహజపునీహస్తము మోయకుండగ శక్తిహరించె నీమాయ।
బహుముఖముల, నే నెంతటివాడను పాయగ నీమాయ।
అహిశయనుడ నే శరణంటిని అది నన్ను దగ్గరకుండజేయవే॥

చ॥ సారపుశ్రీవేంకటేశ స్వతంత్రుడవు నీవు।
గారవపుమాయ నీదే కమ్మి నే నీవాడనే।
మారుదైవములు లేరు మరి నన్ను గావ నిన్ను।
బేరుకొని శరణంటి బెడబాపు మాయ॥